# సామాన్య సేవా కేంద్రాల (సిఎస్‌సి) ద్వారా గ్రామీణ ప్రాంతాలకు లభ్యమవనున్న పాసుపోర్ట్ సేవలు

ఫిబ్రవరి 28, 2014

1. విదేశీ శాఖ మరియు సిఎస్‌సి ఈ-గవర్నన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ (ఎలక్ట్రానిక్స్ మరియు ఐటివిభాగము అభివృద్ధి చేస్తున్న సంస్థ) కలిసి, గ్రామీణ ప్రాంతాలలో వున్న లక్షకు పైగా సామాన్య సేవా కేంద్రాల నుంచి పాసుపోర్ట్ సంబంధిత సేవలనందించనుంది. ఈ చర్య దేశములో వున్న సాంకేతిక వైవిధ్యాలకు చాలా వరకు వంతెన వేయనుంది.

2. నేషనల్ ఈ-గవర్నన్స్ ప్లాన్ (ఎన్‌ఈజిపి) క్రింద గ్రామీణ ప్రాంతాలలో లక్షకు పైగా ఇంటర్నెట్ సౌకర్యం గల సేవా కేంద్రాలను స్థాపించేందుకు భారత ప్రభుత్వము 2006 లో సిఎస్‌సి స్కీమ్ ను ఆమోదించింది. గ్రామీణ ప్రజలకు వ్యవసాయ, ఆరోగ్య, విద్యా, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, పెన్షన్, వాడుక బిల్లుల చెల్లింపు, వినోదం వగైరా సేవలకు సిఎస్‌సి లు కేంద్రముగా మారాయి. పాసుపోర్ట్ సంబంధిత సేవలను ప్రస్తుతం అందిస్తున్న సేవలకు అదనముగా జత చేర్చారు.

3. పాసుపోర్ట్ సేవల క్రింద, సంభందిత ఫీజు జమ తో పాటు పాసుపోర్ట్ సంబంధిత సేవల కై సమావేశానికి అపాయింట్మెంట్ కోరటంతో సహ పాసుపోర్ట్ దరఖాస్తు మొత్తాన్ని ఆన్-లైన్ లో పూర్తి చేయడాన్ని విదేశీ శాఖ తప్పనిసరి చేసింది. పాసుపోర్ట్ దరఖాస్తు ని ఆన్-లైన్ లో పెట్టటం , సంభందిత ఫీజు జమ చేయటం (క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్ లేక ఎస్‌బిఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్/చలాన్ ద్వారా) మరియు పాసుపోర్ట్ సేవ కేంద్రములో సమావేశానికి అపాయింట్మెంట్ కోరే సేవలు రూ. 100 మించకుండా నామ మాత్రపు ఫీజుతో సిఎస్‌సి అందిస్తుంది. అపాయింట్మెంట్ జాబితా ప్రకారం, అభ్యర్థి పాసుపోర్ట్ సేవ

కేంద్రమునకు వెళ్ళి దరఖాస్తు జమ ప్రక్రియను పూర్తి చేయాలి (డిజిటల్ ఫోటోగ్రాఫ్/బయో మెట్రిక్స్, సహాయక పత్రాల ధృవీకరణ మరియు ఆమోదము తో కలిపి). సిఎస్‌సి ద్వారా ఈ సేవలు వారాంతాలతో కలిపి వారం అంతా లభ్యమవుతాయి.

4. ఉత్తర్ ప్రదేశ్ మరియు జార్ఖండ్ లలోని 15 నిర్ణీత సిఎస్‌సి లలో ఈ సేవలు మార్చ్ 2014 రెండవ వారము నుంచి ప్రారంభమవుతాయి. దేశం మొత్తం మీద ఈ సేవలు మార్చ్ ఆఖరి కల్లా అందుబాటులోకి వస్తాయి.

5. పాసుపోర్ట్ సంబంధిత సేవల గురించి మరిన్ని వివరాలకు, పాసుపోర్ట్ వెబ్సైట్ : www.passportindia.gov.in లేక నేషనల్ కాల్ సెంటర్ (టోల్ ఫ్రీ నెంబర్ 1800-258-1800) ద్వారా పొందవచ్చు.

న్యూ ఢిల్లీ
ఫిబ్రవరి 28, 2014